GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 3 -11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# నియోజకవర్గంలో కంటి సమస్యతో ఎవరూ బాధపడొద్దు

- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్కారంలో ఉచిత కంటి వైద్య శిబిరం...
- ఉచిత కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన...
- కంటి చూపు బాగుంటే ఏ పనైనా చేసుకోవచ్చు....
- 1330 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి....
- కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో స్థానిక నాయకుల కృషి అభినందనీయం....
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్. నవంబర్ 2. క్రైమ్ మిర్రర్ :**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది. కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన ప్రతి చోట పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కంటి వైద్య పరీక్షలను చేయించుకుంటున్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి తల్లికి కంటి చూపు బాగుండాలని ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టినట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి

మిగతా 2లో

- ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మాణానికి పనులు షురూ
- తన సొంత భూమి అన్నట్లు మాజీ సర్పంచ్ ఓ వ్యక్తికి ధారాదత్తం
- అంత తన కనుసన్నల్లో ఓ పెత్తందారు చక్రం తిప్పుతున్న వైనం
- రామాలయం ముసుగులో దళితుల పై కులవివక్ష
- క్రిస్టియన్ మతంలోకి వెళ్లి చర్చి నిర్మించే ఆలోచనలో ఎస్సిలు
- సమాచారం ఇచ్చిన సర్వే చెయ్యని రెవెన్యూ సర్వేయర్
- ఎమ్మార్వో ఆదేశాలు బే ఖాతార్ చేసిన సర్వేయర్
- సర్వే చెయ్యడానికి మీనం వేషాలు వేయడం పై సర్వేయర్ పై పలు అనుమానాలు




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 02:** ప్రభుత్వానికి చెందిన ఖాళీ జాగ కనిపించిందా ఖతం కబ్జా చేయాల్సిందే అన్నట్టు వ్యవహరిస్తున్నారు కబ్జా దారులు. కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు మాత్రం హాయిగా నిద్రావస్థలో చేరుకుంటున్నారు. ఇక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికారులకు పత్రికా విలేకరులు సమాచారం ఇచ్చిన మొద్దు నిద్రలోంచి లేవడం లేదని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా, హత్నూర

# నియోజకవర్గంలో కంటి సమస్యతో ఎవరూ బాధపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రం పరిధి లక్కారం గ్రామంలోని సాన్ జాన్ పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన 10వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి కంటిచూపు బాగుంటే ఏ పనైనా చేసుకొని సంతోషంగా జీవించవచ్చునని, ఎవరు బాధ పడొద్దని కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేయిస్తానని, తానున్నానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. 2025 జనవరి 19న మొదలైన మొదలైన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ నిర్విరామముగా నియోజకవర్గంలో కొనసాగుతుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలలో,మున్సిపాలిటీ కేంద్రాలలో ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడత, రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు మున్సిపాలిటీలో, నాలుగవ కంటి వైద్య శిబిరాన్ని నాంపల్లి మండల కేంద్రంలో, ఐదవ కంటి వైద్య శిబిరాన్ని మర్రిగూడ మండల కేంద్రంలో, ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చండూరు మండల కేంద్రంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుప్పల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరని చౌటుప్పల్ మున్సిపాలిటీలో, అలాగే పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలోని సాన్ జాన్ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాల



ద్వారా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో 6618 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1330 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించినట్లు తెలిపారు. మండల కేంద్ర పరిధి లక్కారంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 6 కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు తానున్నానని భరోసా కల్పించారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చిన వారిని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫినిక్స్ ఫౌండేషన్,శంకర్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన నాయకులను ఆయన అభినందించారు. గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి



ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి అంటే ఆపరేషన్కు అర్హులైన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్క ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరి కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ సైదులు గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, అర్ధ వెంకటరెడ్డి, వివిధ గ్రామాల, మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నస్తిపూర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని నస్తీపూర్ గ్రామ పరిధిలోని శ్రీరామ కాలనిలో ఏకంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. అదే కాలనీలో రామాలయం లో పూజలు నిర్వహించే పంతులు మానిక్ శర్మ సర్వే నెంబర్ 42 లో ఈ ఇంటి నిర్మాణం చేపట్టాడు. దీనికి స్థానికులు అడ్డుపడగా తనకు మాజి సర్పంచ్ ఈ ఇల్లు జాగ ఇచ్చినట్లు తెలిపాడని గ్రామస్తులు తెలిపారు. అయితే మాజి సర్పంచ్ తన సొంత ఆస్తిని దానం చేసినట్లు ఎలా దానం చేస్తాడని, తన లెటర్ ప్యాడ్ లో ఎలా రాసిస్తాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి అదే గ్రామానికి చెందిన పెత్తన్ దారులు వత్తాసు పలుకుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా కొంత మంది వ్యక్తులు కాలనీ వాసులను సంప్రదించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలు పంతులు మానిక్ శర్మ ఎవరు..? ఆయనకు ఎందుకు ఈ విలువైన ప్రభుత్వ భూమి ని ధారాదత్తం చేయాలనుకున్నారు.? దౌల్తాబాద్ కి చెందిన మానిక్ శర్మ నస్తీపూర్ గ్రామ పరిధిలోని శ్రీరామ కాలనిలో రామాలయం పూజలు నిర్వహిస్తున్నారు. అయితే కొంత మంది ఒక గ్రూపుగా ఏర్పడి ఈ గుడిని అడ్డం పెట్టుకొని కాలనీ వాసుల మీద పెత్తనం చేస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. గత 20 సంవత్సరాల నుండి ఈ తతంగం జరుగుతున్నది. కాలనీ, ఆలయ కమిటీ లు ఉన్నప్పటికీ ఏక ఛత్రాధిపత్యం వహిస్తూ.. తప్పుడు నిర్ణయాల తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రామాలయం ముసుగులో మనుషుల మధ్య కులవివక్ష చాల దారుణంగా పాటిస్తున్నారని తెలిసింది. ఈ పంతులు వచ్చాక ఎస్సిలు, బిసిలు రెండు వర్గాలుగా విడిపోయారు. గత విజయ దశమి సందర్భంగా ఎస్సిలు భవాని మాల వేస్తానంటే ఎస్సిలు ఎలా.? మాల వేస్తారు అని అడ్డుకున్నారని తెలిసింది. ఒక వేల మాల వేస్తే ఎస్సిలు గుడిలోకి రావద్దని ఈ పంతులు కుట్ర పన్నారని స్థానికులు ద్వార తెలిసింది. దాంతో చేసేది లేక ఎస్సి యువకులు భవాని మాల వేయడం మానేశారు. ప్రజల మధ్య కులాల మధ్య వ్యత్యాసాలు చూపే పంతులు మానిక్ శర్మకి ప్రభుత్వ భూమిని ఎలా ధారాదత్తం చేస్తారని కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. అయితే ఈ లాంటి సంఘటనలు అనేకం ఉన్నట్టు




స్థానికులు చెప్పారు. ఒక పక్కా కేంద్ర ప్రభుత్వం ఏక్తా దివాస్ అంటూ, మనుషులు అందరు సమానం అంటూ చర్యలు చేపడుతుంటే ఈ గ్రామంలో మాత్రం దానికి విరుద్ధంగా ఉంది. అయితే పంతులు తీరు మారక పోతే తాము క్రిస్టియన్ మతం లో కలుస్తామని తమకు కూడ చర్చి కట్టుకోవడానికి మరియు పాస్టర్ ఉండటానికి ప్రభుత్వ స్థలం ఇవ్వాలని ఎస్సిలు డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా ఆ కాలనిలో ముస్లింలు కూడ ఉన్నారు. వారు కూడ మసీదు కొరకు ప్రభుత్వ స్థలం అడిగే అవకాశం లేకపోలేదు. అయితే ఇంత తతంగం జరుగుతున్న రెవెన్యూ సర్వేయర్ సర్వే చెయ్యడానికి మీనం వేషాలు వేయడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పేదింటి యువకుడి ప్రాణాలు కాపాడిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

- తన సొంత డబ్బు 12,50000 రూపాయల తో యువకునికి కార్పొరేట్ వైద్యం...
- హర్షం వ్యక్తం చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు
- కామినేని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించిన రాజ్ గోపాల్ రెడ్డి...
- జీవితాంతం రుణపడి ఉంటామంటున్న కుటుంబ సభ్యులు..

**చౌటుప్పల్.నవంబర్ 02. క్రైమ్ మిర్రర్ :**మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు.కిడ్నీలు దెబ్బతిన్నాయని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకదని డాక్టర్లు చెప్పారు.. కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని కూడా చెప్పారు.తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు. నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహృదయంతో వెంటనే స్పందించి తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు చూడాలని ఆదేశించారు. 12.50 లక్షల రూపాయలను కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు.చికిత్స అనంతరం కామినేని ఆసుపత్రికి వెళ్లి గణేష్ బాగోగులు తెలుసుకున్నారు.గణేష్ కుటుంబ సభ్యులకు నేనున్నానని మీరు ధైర్యంగా ఉండండని భరోసా ఇచ్చారు.తన కుమారునికి సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించి కార్పొరేట్ వైద్యం అందించిన రాజగోపాల్ రెడ్డి కి





గణేష్ తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరించారు..తమ కుమారునికి పునర్జన్మ ప్రసాదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లి గణేష్ కు సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదార స్వభావానికి,సహాయం చేసే గుణానికి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చట్ల వెంకన్న రచించిన "రజకుల చరిత్ర" పుస్తకావిష్కరించిన గోపి రజక

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- ప్రభుత్వాలు రజక రచయితలను ప్రోత్సహించాలి యామంకి యుగేంధర్
- రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజకను సన్మానించిన చట్ల వెంకన్న

**వరంగల్, నవంబర్ 02(క్రైమ్ మిర్రర్):** బహుజనుల కులాల్లో రచనలు చేసే వ్యక్తులే అరుదు అందులో రజక కులంలో చాలా తక్కువ మంది రచయితలు ఉండటం వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకం ఉండకపోవడం వల్ల మరుగున పడిపోయే ప్రమాదం లేకపోలేదు కాబట్టి కవులను కళాకారులను రచయితలను ప్రోత్సహించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే రెండు పుస్తకాలు రచించిన చాట్ల వెంకన్న "రజకుల చరిత్ర" రచన చేసి సమాజానికి అందించడం చాలా సంతోషంగా ఉందని గోపి రజక అన్నారు.రజక కులస్తుల జీవన విధానం చాకలి ఐలమ్మ పోరాట,మడేళ్వర స్వామి ,సంత్ గాడ్గేబాబా గురించి నేటి సమాజం తెలుసుకోవల్సిన అవసరం సమాజంలో రజకుల పాత్ర ఇలా అనేక విషయాలను చక్కగ రాసిన చట్ల వెంకన్న ని



అభినందించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ ,రాష్ట్ర ముఖ్యసలహాదారులు డాక్టర్ పాలదుగుల సురేందర్,ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల అనీల్ రాజ్, ఐనవోలు మండల అధ్యక్షులు చాగంటి హన్మయ్య,మాదరవు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర రాములమ్మ ఇంటికి అనుకోని అతిథిగా ఎమ్మెల్యే

**చౌటుప్పల్.నవంబర్ 02. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల కేంద్రం కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని బుర్ర రాములమ్మ అనే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు తాను కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి రావలసిందిగా కోరింది. బుర్ర రాములమ్మ పిలవగానే క్షణం ఆలస్యం చేయకుండా సహృదయంతో ఆమె నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించారు. అనుకోని అతిథిగా ఎమ్మెల్యే తన ఇంటికి రావడంతో బుర్ర రాములమ్మ మురిసిపోయింది. ఎమ్మెల్యేకి తాను కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇంటిని చూపిస్తూ బుర్ర రాములమ్మ ఆనందం వ్యక్తం చేసింది . ఎన్ని బిల్లులు వచ్చాయని, ఎంత ఖర్చయిందని ఆమెను ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బుర్ర రాములమ్మ తానకున్న స్థలంలో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటున్నట్లు తెలిపింది. ఇప్పటికీ మూడు విడతలుగా నాలుగు లక్షల రూపాయలు రాములమ్మకు ప్రభుత్వం నుండి అందినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యేకు తెలిపింది. మీరు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోతే నేను సొంత ఇల్లు కట్టుకోలేక పోయేదానినని మీ వల్లే ఈరోజు ఇల్లు కట్టుకుంటున్నానని తెలిపి మురిసిపోయింది. రాములమ్మ మురిసిపోతూ చెబుతున్న మాటలు విన్న రాజగోపాల్ రెడ్డి ఆమె కండ్లలో ఆనందం, మాటల్లో ఆత్మీయతను చూసి ఇంటి నిర్మాణం పూర్తి కావడానికి రెండు లక్షల రూపాయలు పంపిస్తానని ఆమెకు మాట ఇచ్చాడు.అక్కడే ఉన్న స్థానిక నాయకులను రాములమ్మ ఇల్లు పూర్తయ్యే వరకు చూడాలని ఆదేశించారు.






# చిన్నారిపై అత్యాచార యత్నం చేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

**చౌటుప్పల్. నవంబర్ 02. క్రైమ్ మిర్రర్ :**చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం లో నాలుగేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారయత్నం ఘటన స్థలానికి ఐద్వా చౌటుప్పల్ పట్టణ కమిటీ ఆదివారం వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు సేవించి మత్తులో అభము శుభము తెలియని చిన్నారిపై హత్యా చారయత్నం చేసిన నిందితులని ఫోక్స్ చట్టం కింద కఠినంగా శిక్షించాలని అన్నారు. గతంలో కూడా అక్కడ నివాస ప్రాంతంలో గంజాయి దొరికిన సమాచారం ఉందని డ్రగ్స్ ను కట్టడి చేయడంలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం విఫలమైందని వాటిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్ల అండాలు, బి సునంద, రోడ్డసోని, గట్ల లలిత, తూర్పునూరి సువర్ణ, లింగోజిగూడెం శాఖ కార్యదర్శి భారత రాజ దశరథ, అంకిరెడ్డి గూడెం శాఖ కార్యదర్శి బాలరాజు, సత్తయ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 02. క్రైమ్ మిర్రర్:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వరికి, పత్తికి ఎకరాకు 30000 రూపాయల చొప్పున చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బల్కే సత్తయ్య, జాల సత్యనారాయణ ల రైతుల పంటచేలను పరిశీలించారు. నేలకు ఒరిగిన వరి, పత్తి, పంటలను సిపిఐ నాయకులు పరిశీలించి వారు మాట్లాడుతూ... ఇటీవల కురిసిన తుఫాను కారణంగా మండలంలోని వరి పత్తి చేనులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరి చేలు నేల మీద పడడంతో వడ్లు, పొలాల్లోనే మొలకెత్తడం జరిగిందన్నారు. ఆరుకాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్,బద్దుల సుధాకర్,బోయ మంకులు,గుండెబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## రాంపూర్(కలన్)గ్రామంలో రేషన్ బియ్యం,చేతి సంచుల పంపిణీ

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని రేషన్ షాపు వద్ద రేషన్ బియ్యంతో పాటు,తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేసిన చేతి సంచులను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి,రేషన్ డీలర్ గోపి,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని,ప్రత్యేకంగా తయారుచేసిన (ఇందిరమ్మ)చేతి సంచులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాకలి మైసయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రేషన్ కార్డు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల బాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించి బాలమ్మ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలు కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. అందజేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని గణేష్, కాజా, సాయిబాబా, పెద్దిరాజు, చంద్రయ్య, శ్రీను, సురేందర్, మేస్త్రి శీను, ఉన్నారు.

### గంధంగూడ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ గంధంగూడ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 40 జంటలు పాల్గొని పూజలు చేశారు. ఉదయం 9 గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతాలను ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం స్వామి వారి ప్రసాద వితరణ సామూహిక విందు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది భక్తులు పాల్గొని పూజలు చేపట్టారు. ప్రతి సంవత్సరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు వెల్లడించారు.

# 14.50 లక్షలు స్మశానం పాలు

- ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరిన వడ్డేపల్లి శ్మశానవాటిక
- క్రీడా ప్రాంగణం ఏర్పాటు తో ?4.5 లక్షలు వృధా
- నకిలీ పనులతో ?14.5 లక్షల ప్రజా ధనం వృధా
- ప్రభుత్వం శ్మశాన వాటికను, క్రీడా ప్రాంగణాన్ని మరమ్మత్తులు చేయించాలి
- త్వరలో ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్న గ్రామస్తులు






**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 02:** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులల్లో స్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు. అయితే కొన్ని గ్రామాల్లో ఉపయోగంలో ఉన్నాయి. కాని చాలా గ్రామాల్లో అవి ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. అదే వరసలో సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామం నిలిచింది. ఇక్కడ 10 లక్షల బడ్జెట్ తో శ్మశాన వాటిక నిర్మించారు. నిర్మించి 5 సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు ప్రారంభించడానికి నోచుకోలేదు. దానికి తోడు శ్మశాన వాటిక నిర్మించిన కాంట్రాక్టర్ చేసిన పనుల్లో నాణ్యత లేదని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివన్నగారి హన్మంత్ రావు,మాజీ వి ఆర్ ఓ మచ్చ వెంకట్ రావులు విలేకరులతో చెప్పారు. శ్మశాన వాటిక నిర్మాణంలో నాణ్యత లేక కట్టిన నిర్మాణాలు కుంగి పోతున్నాయని చెప్పారు. సరైన మెయిన్టేనెన్స్ లేక శ్మశాన వాటిక మొత్తం శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. పొదలు, చెదలు పట్టి పది లక్షల రూపాయలు శ్మశానం పాలు అయ్యాయని అన్నారు. కాంట్రాక్టర్ చేసిన పనుల్లో నాణ్యత లేక గోడలు బీటలు పారాయని అన్నారు. పోసిన మట్టి కుంగి పోతున్నదని తెలిపారు. శ్మశాన వాటికను వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకరావలని కోరారు. ఇదిలా ఉండగా తెలంగాణ క్రీడా ప్రాంగణం శ్మశాన వాటిక పక్కన ఉండటంతో ఎవరు కూడ ఇంత వరకు ఈ క్రీడా ప్రాంగణానికి వచ్చి ఆటలు ఆడిన దాఖలాలు లేవు. అయితే ?4.5 లక్షలు నిధులు ఖర్చు చేసి నిర్మించిన క్రీడా ప్రాంగణం శిథిలావస్థకు చేరుకుంది. క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సామగ్రి సైన్ బోర్డు తో సహా పడయ్యాయని అన్నారు. మొత్తం ?14.50 లక్షల నిధులు శ్మశానం పాలు అయ్యాయన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం శ్మశాన వాటికను, క్రీడా ప్రాంగణాన్ని మరమ్మత్తులు చేయించి ప్రజల వినియోగంలోకి తీసుక రావాలని వారు కోరారు. త్వరలో ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని వారు చెప్పారు.

# గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలు

- పేద ప్రజల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగిస్తామని, ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు శిబిరంలో దాదాపు 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేక, ఆరోగ్యంపై తగిన అవగాహన లేక చిన్న సమస్యలు కూడా పెద్దల సమస్యలుగా మారి ఇబ్బందిపడుతున్న నిరుపేదప్రజలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ వ్యాప్తంగా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా మొబైల్ హెల్త్ క్యాంపులో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచామని, అలాగే కంటి సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేద ప్రజల ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ చూపునందించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు ఆర్థిక భారంతో వైద్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారని, మా ముఖ్య ఉద్దేశ్యం వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి తగిన నివారణ చర్యలను సూచించడమని అన్నారు. ఈ ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపులో సిబిపి, క్రియేటినిన్, బిలిరుబిన్, రాఫ్స్, కొలెస్ట్రాల్, థైరాడ్స్ వంటి ముఖ్యమైన దయాగ్నొస్టిక్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎల్లికట్ట గ్రామంలో ఏర్పాటుచేసిన క్యాంప్ లో దాదాపు 300 మందికి పైగా హాజరవ్వగా, 239 మందికి పరీక్షలు పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వార్డులు తిరుగుతూ గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం గురించి ఇంత గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంత విలువైన పరీక్షలు మా వద్దకే వచ్చి మా గ్రామంలోనే ఉచితంగా నిర్వహించి, రిపోర్ట్స్ అందజేశారని, అలాగే రిపోర్ట్స్ మేరకు డాక్టర్ సూచనలు, సలహాలు అందజేశారని, ఈ క్యాంప్ ద్వారా ఆరోగ్యానికి సంబంధించిన వ్యాధులను ముందు నిర్ధారణతో తగిన జాగ్రత్తలు పాటిస్తూ మన ఆరోగ్యం పట్ల మనం పూర్తి బాధ్యతతో ఉండొచ్చని, మా గ్రామ ప్రజలకు ఒక మంచి అవకాశాన్ని చేరువ చేసి మాకు తోడుగా నిలిచిన సుంకిరెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. గ్రామస్తులు మాజీ సర్పంచ్ లింగమయ్య, గ్రామ సీనియర్ నాయకులు బంగారయ్య,ఐమధు, కృష్ణయ్య శెట్టి, మల్లారెడ్డి, మధు సూదన్ రెడ్డి, కేశవులు, రవి, నంద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# రెండవ రోజు కొనసాగిన బీసీ రిజర్వేషన్ల రిలే నిరాహార దీక్ష

**పెగడపల్లి మండల జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్**

**రిలే నిరాహార దీక్షకు వివిధ రాజకీయ పార్టీల మద్దతు**

క్రైమ్ మిర్రర్ పెగడపల్లి: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగిన బీసీ రిజర్వేషన్ల సాధన కొరకై రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది. ఈ దీక్షకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఈ ఉద్యమం ఆగదని ఈ బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గర్వంద శేఖర్ గౌడ్, సలహాదారు చిందం తిరుపతి, ముల్క రాజేశం, కోశాధికారి గంగుల కొమురెల్లి, ఉపాధ్యక్షులు చెట్ల రాజు, గొల్లపల్లి రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు కడారి తిరుపతి, పూసల తిరుపతి, మందపల్లి అంజయ్య, బొడ్డు రమేష్, చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, కొండ రాములు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు సాయిని రవీందర్, రాజశేఖర్ గౌడ్, ఇరుగు రాల అజయ్, పెద్ది బీరయ్య, పలుమార్ అంజయ్య, కూన కుమార్, పిట్టల కరుణాకర్, గురుజల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వినయశ్రీ బాలల కథల పుస్తకావిష్కరణ

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ రాసిన వినయ శ్రీ బాలల కథల సంపుటిని గాయత్రి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త పాలకుర్తి రామమూర్తి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినయశ్రీ కథల పుస్తకం "నీతిముత్యాలసరమని"ఇందులో ఏ కథను చదివిన పిల్లలకు ఏదో ఒక నీతిని తెలిపి వారి ప్రవర్తనలో మార్పు తేగల శక్తి కలిగి ఉన్నాయని,పిల్లలు కథల యొక్క నీతిని తెలుసుకుంటేనే మంచి రీతిగా బతుకుతారనే సూక్తిని నిజం చేస్తూ, బంగారు భవితవున్న బాలలకు నీతిని అందించాలన్న తపనతో వినయ శ్రీ కథలను అందించిన ఘనుడు రెబ్బ మల్లికార్జున్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, ఆత్మీయ భారతి సంస్థ అధ్యక్షులు వాకిటి రాంరెడ్డి,డా దాసోజు జ్ఞానేశ్వర్,బోగోజు గోవర్ధన చారి,ట్రస్మా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం,పోకల జనాభాయి,రెబ్బ కృష్ణమూర్తి రాములమ్మ,గాయత్రి పాఠశాల ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




# బడ్జెట్లో మత్స్యకారులకు 5వేల కోట్లు కేటాయించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర బడ్జెట్లో మత్స్యకారులకు ఐదువేల కోట్లు కేటాయించడంతోపాటు చెరువులు కుంటలను భూ కబ్జాదారుల నుండి రక్షించి ప్రతీ సొసైటీ అకౌంట్లలో 10లక్షల నగదు జమ చేయాలని మత్స్యకారుల మండల సదస్సు లో రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపూర్ లోని భూరాన్ ఖాన్ చెరువు వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయ్యిందని, మత్స్యకారుల కోసం ప్రభుత్వాలు 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రతీ మత్స్య సొసైటీ బ్యాంకు అకౌంట్లలో 10 లక్షల రూపాయల నగదు జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య కారుల సమస్యలపై సంఘం అనేక రాజీలేని పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని, మత్స్యకారుల జీవిత భద్రత, ఇన్సూరెన్స్, ఎక్స్గ్రేషియా పెంపుదల కోసం జల వనరులపై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉండే విధంగా చట్టాలు చేయించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ, చెరువులు, కుంటలు కబ్జాలు, కాలుష్యాలకు గురికాకుండా, మత్స్య మహిళలకు సొసైటీలు, ఋణాలు, మత్స్యకారులకు మోటార్ సైకిళ్ళు, నాలుగు చక్రాల వాహనాలు ఇవ్వాలని, మత్స్య సంపదకు గిట్టుబాటు ధర, మార్కెట్ వసతి పోరాడి సాధించే దాంట్లో విజయం సాధించడంలో సంఘం కీలకమైన పాత్ర పోషించిందని అన్నారు. నేటికి తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షలు కుటుంబాలు, దేశంలో 3 కోట్ల కుటుంబాలు మత్స్య వృత్తిపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులు అభివృద్ధికి బడ్జెట్ లో నిధుల కేటాయింపు వృత్తి రక్షణ, ఉపాధికి నిర్దిష్టంగా చర్యలు తీసుకునేదాంట్లో చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని పట్టణీకరణ, పారిశ్రామీకరణ పేరుతో పెద్దఎత్తున జలవనరులు, చెరువులు,




కుంటలు, కబ్జాలు, కాలుష్యానికి గురౌతున్నాయని ఫలితంగా వృత్తికి, ఉపాధికి దూరమై ఇతర పనులకు, ప్రాంతాలకు వలసలు వెళ్లి దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని హైడ్రా వచ్చిన అంతాంత మాత్రమే పని చేస్తుందని బాలాపూర్ మండలంలో అనేక చెరువులు కుంటలు కబ్జాలు గురైన అలాంటి వారి పైన చర్యలు తీసుకోవడం లేదని, బాలాపూర్ మండలంలో హెూల్ సెల్ రిటైల్ చేపల మార్కెట్ 2 ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుర్మాలగూడ సొసైటీ అధ్యక్షులు బొద్రమోని అంజయ్య, అశోక్, కర్రె శంకరయ్య, రాములు కుమార్ రమేష్, వెంకటేష్, శ్రీనాథ్, శంకర్, శ్రీశైలం, శ్రీకాంత్, కిషన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలాపూర్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులు దండు గణేష్, సలహాదారులుగా బొద్రమోని అంజయ్య, అధ్యక్షులు కుక్కల నరేందర్,ఉపాధ్యక్షులు శివ శంకర్, బొద్రమోని గణేష్, ప్రధాన కార్యదర్శి నగేష్, సహాయ కార్యదర్శులు శ్రీనాథ్, కోశాధికారి దండు సంతోష్, కమిటీ సభ్యులుగా పొన్నం జంగయ్య, ఎడ్ల శ్రీశైలం, కాయల సురేష్, జంగయ్య, కుమార్ ఆంజనేయులు, దయానంద్, శ్రీశైలం, రంగయ్య నర్సింహా పూల సురేష్ లతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి




**స్కాలర్షిప్ సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, స్కాలర్షిప్ సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని,కాంగ్రెస్ పార్టీ తాము హామీ ఇచ్చిన ప్రకారం కనీసం 1200 కోట్లైనా విడుదల చేయాలని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన వలిగొండ మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి సుమారు 8 వేల కోట్లు పైగా బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బకాయిలు దశలు వారీగా విడుదల చేస్తామని ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్లు కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. విద్యాసంస్థలల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే 1,200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వారు ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోకుండా హామీ తప్పిందని అన్నారు. కనీసం యాజామన్యాలు ఫీజులు రాలేదని పేరుతో రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ ఫీజులు విద్యార్థుల నుండి బలవంతంగా వసూళ్ల చేస్తున్నారని పేద ఎస్.సి,ఎస్టీ, వెనుకబడిన,మైనార్టీ వర్గాల విద్యార్థులు లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని, ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపుకోసం గ్యారెంటీ ఇచ్చి జీ.వో. ఇచ్చి విద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండి, కనీసం ఇన్ని సంవత్సరాలు నుండి పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు జరిపి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని అన్నారు. నవంబర్ మొదటి వారంలో బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరణ చేసి ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,నాయకులు ధరావత్ జగన్,పుట్టల ఉదయ్ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ మండల కార్యదర్శి మైసొల్ల నరేందర్, వేముల జ్యోతిబాస్ భువనగిరి సాయి సల్మాన్ దయ్యాల కార్తీక్ గణేష్ రాచమల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

- కేవలం పేదలకే శిక్ష వేయడం సరికాదు
- పేదలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి









**గండిపేట(క్రైం మిర్రర్):** మూసీ బఫర్ జోన్ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్న నిర్మాణాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు అన్నారు. నార్సింగిలో ఆదిత్య లగ్జరీ బఫర్ జోన్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. నార్సింగి వద్ద మూసీ నది అక్రమణలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్సింగి మూసీ నది పరీవాహక ప్రాంతంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను పరిశీలించడానికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హైడ్రా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. నార్సింగి నుంచి అత్తాపూర్ వరకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఇవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేవలం పేదవాళ్లకి కూరగాయాలతో పాటు మిగతా వాటి కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్లే కనిపిస్తున్నాయా అన్నారు. కనీసం కనికరం లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాతో కూల్చివేతలు చేయిస్తుందన్నారు. నార్సింగి ప్రాంతం నుంచి మొదలు పెడితే గండిపేట్ నుంచి అత్తాపూర్ వరకు భారీగా బఫర్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వానికి కనిపించడం లేదా కేవలం పేదవారికి మాత్రమే శిక్ష వేయడం సరికాదన్నారు. పేద వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆదిత్య సమీపంలోని ధర్నా కార్యక్రమంతో పాటు దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని రానున్న రోజుల్లో కార్యచరణ ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగరాజు, రాముడు యాదవ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముత్తర్, మాజీ సర్పంచ్ ఉప్పర ముత్యాలు, లక్ష్మి, జైసింహ, ప్రభాకర్, స్వామి, సంతోష్, మహేందర్, గంగుల దర్శన్, మహమూద్ సత్తార్, అసద్‌ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్, సాయిసంతోష్‌గౌడ్, ప్రియదర్శిని, జయమ్మ, మమ్మద్ ఇర్ఫాన్, గంగని రవికుమార్, చిరంజీవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యందు తేది:31.10.2025 నుండి తేది:05.11.2025 వరకు నిర్వహిస్తున్న శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తేది: 02.11.2025 ఆదివారం ఉ.8.00 గం.ల నుండి ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంభఆరాధన, చతుస్థానార్చన, నిత్యహోమాలు, పూర్ణాహుతి,తదుపరి ఉ.10.00గం.లకు శ్రీ స్వయం భూస్వామి వారికి నవకలశ స్నపనం నిర్వహించడమైనది. తదుపరి హనుమత్ వాహనం మాడవీధులలో కళాకారుల నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు చేసి బలిహరణం,నివేదన తీర్థప్రసాద గోష్టి నిర్వహించడమైనదని, శ్రీకార కూచిపూడి ఆర్ట్ అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన తదుపరి వలిగొండ కు చెందిన కళాకారులచే నరసింహస్వామి చెంచులక్ష్మి పరిణయం నిర్వహించడమైనదని, సోమవారం ఉ.11.00 గంటలకు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నందున భక్తులందరూ శ్రీస్వామివారి కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి కృపాకటాక్షములు పొందగలరని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమాలలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి,దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,ధర్మకర్తలు అర్రూర్






వెంకటేష్,రేఖల ప్రభాకర్,బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి,ఈతాప రాములు, గ్రామపెద్దలు,అర్చకులు,సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం ఖాయం

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, నానరాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపద్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ ఓయూ కాలనీలో ఓటర్లను కలుసుకోని కంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓయూ కాలనీకి చెందిన మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ, నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డీసీపీ బైక్ పెట్రోలింగ్

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోరాజేంద్రనగర్ డీసీపీ యోగేష్‌గౌతమ్ బైక్‌పై పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్ల ఇంటికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. నేరాలను నివారించడానికి, శాంతిభద్రతలను కాపాడటానికి ప్రభావవంతమైన మార్గాలు, ఈప్రాంతంలో పోలీసు ఉనికిని పెంచడం జరుగుతుందన్నారు. నేరాలను ఎట్టిపరిస్థితిలో సహించబోమని అన్నారు. సంభావ్య బెదిరింపులపై నిఘాను సేకరించడండ, నేర కార్యకలాపాలను నిరోధించడం, కోర్టు ఆదేశాలు లేదా బెయిల్ షరతులకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడంపై రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల నేరాల రేట్లు పూర్తిగా తగ్గుతాయన్నారు. మెరుగైన ప్రజా భద్రత, చట్ట అమలు సంస్థలపై సమాజ విశ్వాసం పెరుగుతుందన్నారు. సమాజాన్ని సురక్షితంగా ఉంచడానికి చురుకైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులతో కలిసి ప్రజలు సురక్షితమైన, మరింత సురక్షితమైన సమాజాన్ని సృష్టించడానికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ పోలీసులు ఉన్నారు.





# సంక్షేమమే ధ్యేయంగా.. అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రజాపాలనను ఆశీర్వదించండి

**జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని, నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరుతు ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ పరిధిలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మోసిన్, మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ కుమార్ గౌడ్, రూపేష్, మొహమ్మద్ సర్దర్, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, కమిటీ సభ్యులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగ పక్షాన ఉంటుంది. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, మహిళా సోదరిమనులకు ఉచిత బస్సు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత సన్నబియ్యం, 200 యూనిట్స్ ఉచిత కరంట్, 500 రూపాయలకె ఉచిత గ్యాస్



నిరుద్యోగులకు 80000 ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలకు ఇంటింటికి అందుతున్నాయి. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులను చేపట్టాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు ఇబ్బందులు లేకుండా వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆదేశించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హిమాయత్‌సాగర్ సర్వీస్ రోడ్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లకు మరమత్తులు చేపడుతున్నామన్నారు. ఎంబీడ్ అధికారులకు వెంటనే మరమ్మత్తు పనులు ప్రారంభించామని ఆదేశించామన్నారు. ప్రజల సౌకర్యాం, భద్రత కోసం రహదారిని త్వరితగతిన పునరుద్దరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, బండ్లగూడ జాగిర్



మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, సంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# భారతదేశ ఐక్యతకు ప్రతి ఒక్కరు తనవంతు కృషి చేయాలి

**3కే రన్ ప్రారంభించిన బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి..**

**బాలానగర్, నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** దేశ ఐక్యతకు ప్రతిఒక్కరూ తన వంతు కృషి చేయాలని బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్వామీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ నేషన్' స్ఫూర్తితో 3కే రన్ ను జండా ఊపి ప్రారంభించారు. బాలానగర్ డివిజన్ పరధిలోని ఐడిపిఎల్ డిమార్ట్ వద్ద ప్రారంభమైన ర్యాలీ గూడెన్మెట్ క్రాస్ రోడ్స్ మీదుగా కుత్బుల్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఐ సరిత రెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనాథ్, కిషర్ బాబు, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.









## ఉప్పర్‌పల్లి నుంచి శబరిమలై దర్శనానికి వెళ్లిన స్వాములు ఆంధ్రప్రదేశ్ బార్డర్ చేరుకున్నారు

**గండిపేట(క్రైం మిర్రర్):** భక్తిభావన కలిగి ఉన్నప్పుడే మానవుడి మనస్సు ప్రశాంతంగా ఉంటుందని ఉప్పర్‌పల్లికి చెందిన కిట్టు గురుస్వామి అన్నారు. ఉప్పర్‌పల్లి హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి కృష్ణగౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఉప్పర్‌పల్లి నుంచి పాదయత్రగా వెళ్లిన స్వాములు ఆంధ్రప్రదేశ్ బార్డర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శబరిమల యాత్ర విజయవంతంగా శబరిమల అయ్యప్ప స్వామిని కోరుతున్నామన్నారు. ఈ పాదయాత్రలో కిషన్‌గురుస్వామి, శ్రీకాంత్‌రెడ్డి గురుస్వామి, సాములు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్‌లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

**రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండుయాదవ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** కేంద్రంలోని నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండుయాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా రెహమత్‌నగర్ డివిజన్ 168 బూత్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లను కలుసుకోని బీజేపీకి ఓటు వేసి గెలింపించాలని కోరారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అది బీజేపీతోనే సాధ్యమవుతుందని అందరికి తెలిసిపోయిందన్నారు. ఈఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ కోఆర్డినేటర్ స్వామిగౌడ్, కోఆర్డినేటర్ రెమహమత్‌నగర్ కోఆర్డినేటర్‌సబరీత్‌సింగ్, కిరణ్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# చౌటుప్పల్ లో రాష్ట్రస్థాయి రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్షిప్

- ఘనంగా పదవ అంతర్ జిల్లా రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్షిప్
- అంబిటస్ ది స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి
- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేత
- రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి మల్లారెడ్డి







**చౌటుప్పల్, నవంబర్ 2. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ అంతర్ జిల్లా రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్షిప్ - 2025 పోటీలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం వారి సహకారంతో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల నుంచి అండర్ 14, 16, 19 బాల బాలికల విభాగంలో 20మంది సైక్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం వారి భాగస్వామ్యంతో నిర్వహించిన సైక్లింగ్ పోటీలను చిట్యాల మండలం, గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని జేబీ ఇన్ఫ్రా నేచర్ వ్యాలీ లో సైక్లింగ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అంబిటస్ ది స్కూల్ లో అందజేశారు. ఈ కార్యక్రమానికి కుంచారం జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఒలంపిక్ సంఘ కార్యదర్శి పి. మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జె బి ఇన్ఫ్రా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేందర్, అంబిటస్ ది స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రమేష్, దత్తాత్రేయ, ధనుంజయ్, పాషా, మనోహర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గండిపేట(క్రైం మిర్రర్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్‌కు ఓటు వేసి ప్రజలు గెలిపించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. మణికొండ మున్సిపాలిటీ పంచవటి కాలనీలో ఆదివారం జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంఘీభావంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే చేసే అభివృద్ధి, సంక్షేమాలను ఆయన ఓటర్లకు వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఓటర్లంతా తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు మాగంటి సునీతగోపినాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగంటి గోపినాథ్ ఇద్దరు కుమార్తెలు, మాజీ కౌన్సిలర్ అలస్యం నవీన్, మాలాద్రి నాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో గౌరీశంకరుల కళ్యాణ మహోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ డైరీఫామ్‌లోని పి.వి.నర్సింహ్మారావు పశువైద్య కళాశాలలో ఆవరణలో ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో గౌరీశంకరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. లోకకళ్యాణార్థం రాజేంద్రనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బస్తీ నివాసితులు ఈ.చంద్రయ్యఅమృత దంపతుల ప్రథమ పుత్రుడు ఈ.శ్రీకాంత్‌కావ్య దంపతులచే ఈ మహోత్సవం కొనసాగింది. సూరిబాబు పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది భక్తులు పాల్గొని స్వీకరించారు.





# కార్తీక పౌర్ణమి సందర్భంగా మత్స్యాద్రికి ప్రత్యేక బస్ సర్వీసు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి గుట్టపై తేదీ: 05.11.2025 బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం భువనగిరి నుండి దేవస్థానం గుట్టపైకి స్పెషల్ బస్సు సర్వీసు ను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ యొక్క బస్సు సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోగలరని యాదగిరి గుట్ట డిపో మేనేజర్ మురళి కృష్ణ ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,డిపో మేనేజర్ కి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఆడపడుచు పెళ్లికి పెళ్లికానుక అందజేసిన ఏ జే ఆర్ ఫౌండేషన్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లపు మంగమ్మ,మల్లేష్ కూతురి వివాహ వేడుకల్లో ఎం ఎం ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి 10,000/పది రూపాయలు ఆడపడుచు పెళ్లికి పెళ్లి కానుక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ యువత, ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే

- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ









**గండిపేట(క్రైం మిర్రర్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ లేడీ... కాంగ్రెస్ కేడీల మధ్య పోరు సాగుతుందని ఈ పోరులో బీఆర్ఎస్‌కే ప్రజలు మద్దతు తెలుపుతున్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఉప ఎన్నికల నేపథ్యంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం షేక్‌పేట్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బూత్ 24లో నాయకులు జీషాన్, బిందు, అశోక్, రమేష్, సంపత్, బిలాల్, మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్, భానుచందర్, మంజుల, ముషీరాబాద్ కమర్ పాల్గొన్నారు. బూత్ 26లో స్థానిక నాయకులు అంకమ్మ, జ్యోతి, పుష్ప, రాధిక, స్వప్న, వాసవి, వసంత్, సీనియర్ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ప్రభు, ఆరిఫ్ మహ్మద్, దేవిప్రియాలు పాల్గొన్నారు. బూత్ 29లో వెంకటేష్, రాములు, కృష్ణ, యాదగిరి, ప్రభాకర్, సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అంది లక్ష్మణ్‌రావు, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. బూత్ 30లో స్థానికులు అశోక్, యాదవ్‌రావు, ఎం.వెంకటయ్య, పరమేష్, మల్లేష్, సీనియర్ నాయకులు మూర్తి, శ్రీధర్‌లు పాల్గొని ప్రచారం చేపట్టారు.